

# కాంగ్రెస్ వస్తే దోపిడీ రాజ్యం

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- బెదిరింపులకు భయపడొద్దు
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..



కస్తూర్‌పల్లిలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



ఇందనూర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

కొడంగల్, నవంబర్ 2: సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణలో రామరాజ్యం సాగుతున్నదని, కాంగ్రెస్ వస్తే దోపిడీ రాజ్యం తప్పదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కస్తూర్‌పల్లి, ఇందనూర్, రావులపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ సంక్షేమ పథకాలను అందుకోవడం లేదా అని ప్రశ్నించారు. పథకాలు అందుకుంటూనే.. విమర్శించడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. కొడంగల్‌కు పక్కనే ఉన్న కర్ణాటక ప్రజలను అడిగితే కాంగ్రెస్ పాలన ఏవిధంగా ఉందే బట్టబయలవుతుందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడానికి దమ్ము లేకపోయిందని, తెలంగాణలో ఇస్తామని నమ్మించడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. కొడంగల్‌లో గెలిచే పరిస్థితి లేదని రేవంత్, గుర్నాథ్‌రెడ్డితో దోస్తి కట్టినట్లు పేర్కొన్నారు. అధికారం కోసం రేవంత్ ఎంతటి నీచానికైనా పాల్పడతాడని తేలిందన్నారు. కాంగ్రెస్‌లో పీసీసీ పదవిని రూ.300లకోట్లకు కొనుక్కొని, ఇప్పుడు కాంగ్రెస్ సీట్లను అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పొరపాటున తెలంగాణను చేతిలో పెడితో అమ్ముకోవడం గ్యారంటీ అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరికీ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, నిజాయితీగా ఓటేసి మనం ప్రగతిని సాధించుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నాయకుల్లో గుబులు..**

అందరి చూపు..బీఆర్ఎస్ వైపు ఉందని, బీఆర్ఎస్‌లో భారీ చేరికలతో కాంగ్రెస్ నాయకుల్లో గుబులు ప్రారంభమైందని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గం లోని దౌల్తాబాద్ మండలంలోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్‌లో మండలం లోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌కు కాలం చెల్లిపోయిందన్నారు. కాంగ్రెస్‌ను వీడి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు మద్దతు తెలపుతున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దేనని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎంత అద్భుతమైన పథకాలు పొందుపర్చడం జరిగిందని, కాబట్టి కారును గెలిపించి అద్భుత పథకాలతో భవిష్యత్తును తీర్చిదిద్దుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్‌తో పాటు పకీరప్ప తదితరులు పాల్గొన్నారు



దౌల్తాబాద్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు

## ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన



దాదాపూర్‌లో మహిళను ఓటు అడుగుతున్న ప్రతిమారెడ్డి

దోమ, నవంబర్ 2: కారు గుర్తుకు ఓటు వేసి మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దాదాపూర్ లో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. అనంతరం గ్రామంలో మహిళలతో కలిసి రావి చెట్టు కింద సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. ప్రభుత్వం పేదల కోసం చేసిన సంక్షేమాలు,అభివృద్ధిని గుర్తుంచుకొని మీ విలువైన ఓటు బీఆర్ఎస్ పార్టీకి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** కులకచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేశ్వరం రాములుగౌడ్, బీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని అన్నారు. అలాగే చౌడాపూర్ మండల పరిధిలోని ఈర్లవాగు తండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



కులకచర్ల మండలం తిర్మలాపూర్‌లో ...



చౌడాపూర్ మండలం ఈర్లవాగుతండాలో

# తొమ్మిదేండ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించండి

- అనునిత్యం ప్రజల్లో ఉండాలి
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి
- పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి , పాల్గొన్న బీఆర్ఎస్ బూత్ కమిటీల నాయకులు

పరిగి, నవంబర్ 2: తొమ్మిది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ అనునిత్యం ప్రజల్లోనే ఉండాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ బూత్ కమిటీ కన్వీనర్లకు సూచించారు. గురువారం పరిగిలో జరిగిన మండలంలోని బీఆర్ఎస్ బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు సదుపాయం, తండాలకు బీటీ రోడ్లు, తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలతో గ్రామాలతోపాటు పట్టణాల స్వరూపం మారిపోయిందన్నారు. ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం ద్వారా పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలని చెప్పారు. తటస్థులు సైతం నేడు బీఆర్ఎస్ వైపు నిలుస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలను క్షేత్ర స్థాయిలోనే తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పనిసరిగా సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత నాలుగు దశాబ్దాలుగా తమ కుటుంబంతోపాటు సాగుతున్న వారంతా మా కుటుంబసభ్యులేనని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పీపీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కల్లు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మేడిద రాజేందర్, జెడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యు డు మీర్ మహమూద్‌అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**మరొక అవకాశం ఇవ్వండి**

ప్రజాసేవ చేసేందుకు మరొక అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి కోరారు. గురువారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించడం ద్వారా అయిదేండ్లలో పరిగి పట్టణం లోని అన్ని వార్డులను అభివృద్ధి చేశామన్నారు. తొమ్మిదో వార్డులోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు. ఈసారి రెండవ పర్యాయం తనన గెలిపించాలని, తద్వారా పరిగి అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్యారణ్యపురికి రోడ్డు సదుపా యంతోపాటు వాగుపై వంతెన నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంగు సంతోష్, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, వెంకటేశ్, నాగేశ్వర్, ఎదిరె కృష్ణ, మునీర్, బీఆర్ఎస్ నాయకులు ఆకారపు రాజు, అశోక్, ప్రవీణ్, మేడిగడ్డ శ్రీనివాస్, సమద్, తాహెర్‌అలీ, నయీమ్, బషీర్, సేవ్యానాయక్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 30 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



వికారాబాద్, నవంబర్ 2: కేంద్ర బలగాలలో పని చేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని పెన్షన్ తీసుకుంటూ ప్రమాదంలో మృతి చెందిన వారికి గోల్డ్ కార్డు ద్వారా కుటుంబ సభ్యులకు రూ.30 లక్షల బీమా అందిస్తున్నట్లు వికారాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ విద్యాధర్ తెలిపారు. గురువారం వికారాబాద్ స్టేట్ బ్యాంక్‌లో బాధిత కుటుంబానికి రూ.30లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్‌స్టాండ్ సమీపంలో నవాబుపేట మండలం నారెగూడ గ్రామానికి చెందిన సీఆర్ పీఎఫ్ పెన్షన్ దారుడు బి. కృష్టయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. మృతుడు కృష్టయ్య భార్య చంద్రకళ, పిల్లలకు రూ.30 లక్షల చెక్కును అందజేశామన్నారు.